17వ సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,8 జనవరి 2024

తల్లిదండ్రులు మందలించారని ఇంట్లోంచీ పరారీ

- కాకినాడ చేరిన ఇద్దరు పిల్లలు
- కౌన్సిలింగ్ చేసి తల్లిదండ్రులకు అప్పగించిన టు టౌన్ సిఐ

కాకినాడక్రైం,మేజర్న్యూస్ : కడపజిల్లానుండితల్లితండ్రులుమందలించారని ఇంట్లోనుండి పారిపోయిట్రైన్‌లో కాకినాడకు వచ్చిన 13సంవత్సరాలఇద్దరు పిల్లలను కాకినాడ 2టౌన్ సిఐనాయక్ గుర్తించి,పిల్లల తల్లిదండ్రులను పిలిపించి అప్పగించడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.కడప జిల్లా ఎన్.పి. కుంటకు చెందిన షేక్ సమీర్ (13), మహమ్మద్ ఇస్మాయిల్ (13) అను ఇద్దరు బాలురు ఈ నెల 6వ తేదీ శనివారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ వద్ద ఉండగా కాకినాడ టూటౌన్ పోలీస్‌లు వారిని గుర్తించి వివరాలు సేకరించగా ,వారిరువురు తమతల్లిదండ్రులు మందలిం చారనే కోపంతో ఎవరికీ చెప్పకుండా ట్రైన్ ఎక్కి కాకినాడకు వచ్చినట్లు, ఎక్కడికెళ్లాలో తెలియక తిరుగుతున్నట్లు తెలుసుకున్న కాకినాడ 2టౌన్ సిఐ నాయక్ మరియు సిబ్బంది... వారికి భోజనం,వసతికల్పించి,కౌన్సిలింగ్‌చేసి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చికడపనుండివారిని రప్పించి క్షేమంగా అప్పగించారు. పిల్లలను గుర్తించి తల్లిదండ్రులచెంతకుచేర్చిన సిఐ నాయక్ మరియు పోలీస్‌సిబ్బందిని ఈ సందర్భంగా డిఎస్పీ మురళీకృష్ణారెడ్డి అభినందించారు.

అంగన్వాడీల పోరాటానికి భయపడి ఎస్మా ప్రయోగం

- కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎస్మా ప్రతుల దగ్ధం
- 9వతేదీన జైల్ భరో నిర్వహించాలని అఖిలపక్షం నిర్ణయం

కాకినాడ, మేజర్ న్యూస్ : చట్టబద్ధంగా పోరాడే అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించి జగన్ ప్రభుత్వం తన భయాన్ని బయట పెట్టుకుందని కేంద్ర కార్మిక సంఘాలు ఎస్మా ప్రతులను అంగన్వాడీ దీక్షా శిబిరం వద్ద ధగ్ధం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి అధ్యక్షతన, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో అంగన్వాడీల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు.

ఈ సందర్భంగా టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు గదుల సాయిబాబు, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, సీపీఎం జిల్లా కన్వీనర్ మోర్తా రాజశేఖర్, ఆర్.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి పిట్టా వరప్రసాద్, ఐలు రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, ఐఎన్టియుసి ఏపీ అండ్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లూరు రాజు, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వర్లు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు రాజబాబు ఏఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ అంజిబాబు మాట్లాడుతూ తెలంగాణా కంటే వెయ్యి అదనంగా చెల్లిస్తానని అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన మాటను అమలు చేయాలని కోరుతూ గత 27 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఆడపడుచులపట్ల నిర్బంధాన్ని ప్రయోగించేందుకు ఎస్మా చట్టాన్ని జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిందని, తక్షణం అంగన్వాడీలపై విధించిన ఎస్మాని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో 5 సార్లు చర్చలు జరిపిన ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం మానేసి ఎస్మా విధించడాన్ని తప్పు పట్టారు, చట్టప్రకారం ఎస్మా చెల్లదని తెలియజేసారు. గతంలో ఎస్మాను ఉద్యోగులపై ప్రయోగించిన ప్రభుత్వాలు అన్ని అధికారాన్ని కోల్పోయారని, ఆ జాబితాలోకి జగన్ కూడా చేరబోతున్నారని ఎద్దేవా చేశారు. 2019 నుండి 2024 లోపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిత్యవసరాలు ధరలు 300% పెరిగాయని, అలాంటప్పుడు అంగన్వాడీల జీతాలు పెంచమని అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు. మహిళా సాధికారత గురించి ప్రగల్భాల్పు పలికే జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల పట్ల హృదయంలేని మనిషిగా వ్యవహరిస్తూ లక్షమంది అంగన్వాడీల ఉసురు పోసుకుంటున్నాడని విమర్శించారు. నూతనంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు 18000 వేతనం చెల్లిస్తుంటే, ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి 11500 మాత్రమే చెల్లిస్తున్నందుకు సిగ్గుపడాలన్నారు. ఎంతో పట్టుదలతో పోరాడుతున్న అంగన్వాడీలకు అఖిలపక్షం రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కేంద్ర కార్మిక సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటించినందుకు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏరుబండి చంద్రావతి ధన్యవాదాలు తెలియజేసారు. 27వరోజు శిబిరానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు విచ్చేసి మద్దతు తెలిపారు.

అంగన్వాడీల పోరాటానికి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి నొక్కు లలిత, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి సింహాచలం, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాఘవులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, సిఐటియు జిల్లా నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, సొసైటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మద్దతుగా మాట్లాడారు.

జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-7 ఆడిషన్స్ ప్రారంభం

- ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం
- టాలెంట్‌ను ప్రతిబింబించే వీడియోల ఆహ్వానం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభావంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తోంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో మీ ముందుకు వచ్చేస్తోంది. ఈసారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. చిన్న పిల్లల్లో నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ -7 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 6 సీజన్ల ను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. మీ పిల్లలకు డ్యాన్స్, పాటలు పాడటం, నటన, మ్యాజిక్ ట్రిక్స్, మార్షల్ ఆర్ట్స్ తో పాటు మరేదైనా టాలెంట్ ఉన్నా ఇదే చక్కని అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వివిధ నేపథ్యాలు, జీవనశైలిలో ఎదుగుతున్న ప్రతిభావంతమైన పిల్లలను గుర్తించే లక్ష్యంతో జీ తెలుగు ఛానల్ ఈ అవకాశాన్ని అందిస్తోంది.

జీ తెలుగు పాపులర్ షో డ్రామా జూనియర్స్ సీజన్ 7 ఆడిషన్స్ తో మునుపెన్నడూ లేని విధంగా బిగ్ స్టేజ్ పై మెరిసే సువర్ణావకాశాన్ని జీ తెలుగు కల్పిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే మీరు చేయాల్సిందేంటంటే.. పిల్లల్లోని టాలెంట్ని ప్రతిబింబించేలా 2 నిమిషాల నిడివి గల వీడియోను DramaJuniorsS7Auditions.Zee5.comలో పోస్ట్ చేయాలి. లేదా 9100054301, dramajuniorsseason7@gmail.comకి కూడా పంపించవచ్చు. లిప్ సింక్ ఉన్న వీడియోలు పరిగణనలోకి తీసుకోబడవని గమనించాలని నిర్వాహకులు తెలియజేశారు.

యువత చెడు మార్గాలు విడనాడాలి

రంపచోడవరం,మేజర్న్యూస్ : యువత చెడు మార్గాల్లో నడిస్తే లేనిపోని చిక్కుల్లో పడతారనిరంపచోడవరంసిఐవాసా వెంకటేశ్వర రావు హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహీన్ సిన్హా ఆదేశాలు మేరకు రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి పర్యవేక్షణలో రంపచోడవరం సిఐ వాసావెంకటేశ్వరరావు, రంపచోడవరం అడిషనల్ ఎస్ఐ ఎం.ఆర్.కె.రాజు ఆధ్వర్యంలో రంపచోడవరం మండలం సిరిగిందలపాడు గ్రామంలో పరివర్తన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ వాసా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గంజాయి అడ్డదారులలో రవాణా చేయడానికి యువత సహాయ పడుతున్నారని, గంజాయి రవాణాలో పడి యువకులువారిజీవితాలను పాడుచేసుకొంటున్నారని అన్నారు.యువతఅడ్డదారులుపెట్టినట్టునిరూపించబడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణంపై నిరసన

అల్లవరం,మేజర్న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలియపరచడంతో, డాక్టర్బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆటో యూనియన్ పిలుపు మేరకు బెండమూర్లంక, కొమరగిరి పట్నం సెంటర్లో శ్రీ మణికంఠ స్వామి ఆటోయూనియన్ తరపున చేగొండ ిపెద్ది రాజు, కుంచె అప్పారావు, కైరం వెంకటేశ్వరావు, శ్రీను, యెడిద దొరబాబు ఆధ్వర్యంలో నిరసనతెలిపేందుకు భారీగా అమలాపురం తరలివెళ్లారు.

సోమవారం స్పందన, డయల్ యువర్ కమిషనర్

- కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఈనెల 8 వ తేదీ సోమవారం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. నాగ నరసింహారావు చెప్పారు. స్థానిక సమస్యలను కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 0884 2357800కు కాల్ చేసి తెలియజేయ వచ్చునన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చెప్పారు. అలాగే 10:30 నుంచి స్పందనకార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ చర్చించడంలో మున్సిపల్‌శాఖ మంత్రుల బృందం విఫలం

- మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ పరిష్కారానికై మానవహారం, నిరసన

కాకినాడ, మేజర్ న్యూస్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎఐటియుసి అనుబంధ సంఘం, స్వతంత్ర సంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె 5వ రోజు కొనసాగింది. కాకినాడలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో మహిళల ప్రతినిధి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభమైంది. ఈ సమ్మెలో యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు పాల్గొని పర్మినెంట్ ఎంప్లాయిల తరఫున మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్స్ పరిష్కరించడంలో మున్సిపల్ శాఖ మంత్రులు బృందం విఫలం చెందిందని, సమ్మెలో సుమారు ఇరవై డైమండ్స్ పైనే కార్మిక సంఘాలు తెలియజేస్తే అందులో ఒక్క డిమాండ్ అయినా పూర్తిగా అమలు చేయడం లేదని, సంక్రాంతి పండగలోపు సమ్మె డిమాండ్స్ పరిష్కరించకపోతే ఔట్సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఎంప్లాయిల తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేసి సమ్మెను తీవ్రతరం చేస్తామన్నారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ సత్వరమే పరిష్కరించాలని నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలయం నుండి ప్రదర్శన చేస్తూ శారదా దేవి గుడి, కరెంట్ ఆఫీస్ మీదుగా ముత్త గోపాలకృష్ణ వారధి వద్దకు చేరుకుని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ఆధ్వర్యంలో మానవహారం నిరసన తెలియజేశామని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు అమలు, ఉద్యోగ భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వందేనని, పర్మినెంట్ ఎంప్లాయిస్‌కి ఇస్తున్న రాయితీలన్నీ ఆప్కాస్ కార్మికులకు వర్తించేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణ్, జానీపల్లి అప్పన్న, హరి, లోవ, కటారి సత్యనారాయణ, అప్పన్న, ములికి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమ్మెకు ప్రభుత్వ ఎంప్లాయిస్ ప్రతినిధులందరూ మద్దతు తెలియజేశారు.

మోడరన్ విజేత స్కాలర్షిప్ టెస్ట్‌కి విశేష స్పందన

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించి వారికి ఆలంబన నిలిచే సంకల్పంతో ఆదివారం ఉదయం లయిన్ జి.వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన విజేత స్కాలర్షిప్ టెస్ట్‌కి విశేష స్పందన వచ్చిందని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు తెలిపారు. 14 జూనియర్ కళాశాలలకు చెందిన 439 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు. విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేస్తామమని మోడరన్ డిగ్రీ కాలేజీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి పేర్కొన్నారు. స్కాలర్షిప్ టెస్ట్ కి హాజరైన విద్యార్థులకు ఇంటర్ సెకండ్ ఇయర్ ఇంగ్లీష్ మోడల్ పేపర్ బుక్లెట్ ను అందజేసారు.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ పర్యవేక్షణలో విజయవంతంగా స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించిన మోడరన్ స్టాఫ్‌ని అధినేత లయిన్ జి.వి.రావు అభినందించారు.

వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి ఇంటి వద్దకే పెన్షన్ అందించిన ఘనత సీఎందే

- మంత్రి తానేటి వనిత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి పెన్షన్ ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని రాష్ట్ర హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఆదివారం కొవ్వూరు మున్సిపల్ పరిధిలో సంస్కృత పాఠశాలలో నిర్వహించిన పెన్షన్ల పెంపు, నూతనంగా మంజూరైన వారికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా మంజూరైన 88 మంది పెన్షన్ దారులకు 2 లక్షల 64 వేల రూపాయల పెన్షన్ ను లబ్ధిదారులకు హోంమంత్రి స్వహస్తాలతో అందజేశారు. దీంతో కొవ్వూరు పట్టణంలో పెన్షన్లు 3,983 నుండి 4071కి పెరిగాయి. వైఎస్సార్ పెన్షన్ కానుక క్రింద పెన్షన్ల ఖర్చు మొత్తం ఒక కోటి ఇరవై లక్షల ఆరు వేల ఐదువందల రూపాయలకు పెరిగింది. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అవ్వాతాతలతో పాటు వితంతువులు, వివిధ రకాల చేతివృత్తిదారులకు నెలనెలా ఇచ్చే పెన్షన్ మొత్తం జనవరి నెల నుంచి మూడు వేల రూపాయాలకు జగనన్న ప్రభుత్వం పెంచిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ పెంపు, నూతన పెన్షన్ల మంజూరైన వారికి పెన్షన్ పంపిణీ ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వంలో కొత్తగా పెన్షన్ మంజూరు కావాలంటే ఎలాంటి ఇబ్బందులు ఉండేవి.. ఇప్పుడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలు చేపట్టాక పెన్షన్ల మంజూరు, పెన్షన్ పంపిణీలో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను వారు ఈ సందర్భంగా లబ్ధిదారులకు వివరించారు. గత ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు గత ప్రభుత్వంలో అందించిన పెన్షన్ మొత్తం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమేనని.. జగనన్న ప్రభుత్వంలో ఈ మొత్తాన్ని మూడు వేల రూపాయలు చేసి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చుకున్నారని తెలిపారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మ్యానిఫెస్టోలో 99.9 శాతం హామీలను అమలు చేశామని, ఇచ్చిన హామీలనే కాకుండా.. ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఎన్నికలకు ముందు సీఎం ఇచ్చిన మాట ప్రకారం.. రూ.3,000ల పెన్షన్ అమలుపై పెన్షన్ దారులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ఉందన్నారు. ఇతర రాష్ట్రాలు మన వాలంటీర్ వ్యవస్థను అమలు చేయాలని చూస్తున్నాయని, ఇది ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి విజనరీకి తార్కాణమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఇంటింటా ప్రతీ ఒక్కరికీ మంచి జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఒక వ్యక్తిగా, కుటుంబ పెద్దగా సీఎం బాధ్యతలు తీసుకుని అండగా నిలుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎవరికైనా కొత్త పెన్షన్ మంజూరుకావాలంటే.. కులం, మతం, పార్టీ చూసి జన్మభూమి కమిటీలు సిపారసు చేస్తే అప్పుడు పెన్షన్ దారులు ఎవరైనా చనిపోతే గానీ వారిస్థానంలో గానీ కొత్తగా పెన్షన్ ఇవ్వలేని దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందజేస్తూ.. పొరపాటున ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా మరో అవకాశం కల్పిస్తూ 6 నెలల దాటకుండానే పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు.

జాతీయస్థాయిలో పోటీపడే మంచి ఆటగాళ్లను తయారుచేయాలి - మంత్రి తానేటి వనిత

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఫ్రెండ్స్ క్రికెట్ అకాడమీ బెస్ట్ కోచింగ్ ఇవ్వడమే కాకుండా క్రికెట్‌పై పూర్తి అవగాహన పెంచి జాతీయస్థాయిలో పోటీపడే మంచి ఆటగాళ్లను తయారు చేయాలని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆకాంక్షించారు. ఆదివారం కొవ్వూరు టౌన్ లోని అభ్యాస స్కూల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ క్రికెట్ (నెట్స్) అకాడమీ ప్రారంభోత్సవానికి హోంమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి బ్యాట్ పట్టుకుని కాసేపు క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం క్రీడాకారులను, విద్యార్థులతో ముచ్చటించారు. అండర్-19 లో దొమ్మేరుకు చెందిన ఇమ్రాన్ ఆంధ్రప్రదేశ్ నుంచి జాతీయ స్థాయి ఎంపికవ్వడం పట్ల కోచ్, అకాడమీ ఫౌండర్ దేగల సత్యమూర్తిని హోంమంత్రి అభినందించారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసి వారికి బంగారు భవిష్యత్ అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా కొవ్వూరులో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం, వారిని రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. జిల్లాస్థాయిలో అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో ఇద్దరు చొప్పున మొత్తం ఆరుగురు అబ్బాయిలు, అండర్ -17 విభాగంలో ఇద్దరు అమ్మాయిలు కొచ్ సత్యమూర్తి తర్ఫీదులో ఎంపిక కావడం కొవ్వూరుకి గర్వకారణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో నిర్వహించిన సీఎం కప్‌లో కొవ్వూరుకు మూడో స్థానంలో నిలబెట్టడం అభినందనీయమన్నారు. ఈ అకాడమీ ద్వారా మరింతమంది మంచి శిక్షణ పొంది.. వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని హోం మ ంత్రి తానేటి వనిత అభిలాషించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మత్తులు సంతృప్తికరం

కాకినాడ,మేజర్న్యూస్ : కాకినాడ సామర్లకోట ఆర్అండ్బి రహదారి మరమ్మతు పనులు సంతృప్తికరంగా ఉన్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ కాకినాడ జిల్లా వారిచే గత నెల 17వ తారీఖునరోడ్లపై గుంతలు పూడ్చండి మహాప్రభుకార్యక్రమం చేపట్టిన అనంతరం గతనెల18వతేదీన జాయింట్ కలెక్టర్ ఇలక్కియాకి స్పందన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల వరదరాజసాంచి చేతుల మీదుగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఆర్&బి జేఈ మంగా దేవి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల వరదరాజ సాంచి నుంచి కాకినాడ-సామర్లకోట రోడ్డు మరమ్మతులు పనుల పట్ల సంతృప్తి చెందినట్టు సంతకం తీసుకున్నారు. స్పందన ఫిర్యాదుపై సంతృప్తి సంతకం తీసుకున్నారు.ఈ కార్యములో ఆమ్ ఆద్మీపార్టీ జిల్లా కన్వీనర్ నరాల శివ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహ్మద్ రియాజ్, కాకినాడ సిటీ కార్యదర్శి గ్రంధి నాగేశ్వరావు, కాకినాడ జిల్లా జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం,మేజర్న్యూస్: కోనసీమతిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయ వద్ద నిర్మిస్తున్న ఒకులమాత అన్నదాన భవన నిర్మాణానికి విశాఖపట్టణంకు చెందిన బలుసు సత్యనారాయణ ప్రసాద్, కృష్ణవేణి దంపతులు రూ.1 లక్ష విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదిరాజ్ సత్యనారాయణరాజు, కమిటీ సభ్యులు స్వామివారి చిత్రపటం అందించారు.

రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమండ్రి అధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లురామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియజేసారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మఠం ఆఫీస్ ఇంఛార్జి స్వామి వేద విద్యానంద మహారాజ్ పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ దాసరి ఉమా మహేష్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామిజి తెలియచేసారు. ఈ వైద్య శిబిరంలో అవసరమైన వారిలో 60 మందికి రక్తపరీక్షలు, ఇరువురికి థైరాయిడ్ పరీక్షలు, ఏడుగురుకి ఫిజియథెరపీ సేవలు చేసినట్లు స్వామీజి తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో రామకృష్ణ మిషన్ అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజి కోరారు. ఈ వైద్య శిబిరంలో రామకృష్ణ మిషన్ మెడికల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది, వాలంటీర్లు గాధిరాజు వెంకటలక్ష్మి పాల్గొన్నారు. వైద్య శిబిరంలో రోగులకు, వారి సహాయకులకుఅన్నదానం నిర్వహించినట్లు స్వామీజి తెలిపారు.

'రా.. కదలి రా' సభను విజయవంతం చేయాలి

- విస్తృతస్థాయి సమావేశంలో వనమాడి కొండబాబు, అయితాబత్తుల ఆనందరావు

కాకినాడ, మేజర్న్యూస్ : జగన్ రెడ్డి అరాచక పాలనకు తోడు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలేతెలుగుదేశంపార్టీకి గెలుపు బాటలు కాబోతున్నాయని, ఈ నెల జనవరి 10వ తేదిన తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొనబోయే 'రాకదలిరా'బహిరంగసభకుకాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, అమలాపురం మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు, నాగిడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు విధానాలకు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, ఓటమి భయంతో వైసిపి నాయకుల పేటీఎం బ్యాచ్ అప్పుడే చీప్ ట్రిక్స్ మొదలుపెట్టారని, వైసీపీ పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా ప్రజలంతా

తెలుగుదేశం వైపు ఎదురుచూస్తూ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని, ఈ నెల జనవరి 10 వ తేదీన తుని నియోజకవర్గంలో జరగబోయేకాకినాడపార్లమెంట్ స్థాయి 'రా..కదిలిరా' బహిరంగసభకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గ పరిశీలకులు అయితాబత్తుల ఆనందరావు, నాగిడి నాగేశ్వరరావు మాట్లాడుతూ వైకాపాలో మొదలైన తిరుగుబాట్లు, అసంతృప్తి జ్వాలల్లో ఆ పార్టీ పూర్తిగా కాలి బూడిద కావడం ఖాయమని, జగన్ అరాచక విధానాలకు సొంత చెల్లి, తల్లి చీకొట్టి, నమ్మి తన వెంట నడిచిన నాయకులంతా జారిపోతున్నారని, రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ రెడ్డిని, కాకినాడలో దోపిడీ పాలన సాగిస్తున్న ద్వారంపూడిని తరిమి కొట్టడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, వైకాపా ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, అలాగే తుని నియోజకవర్గంలో జరగబోయే కాకినాడ పార్లమెంట్ స్థాయి 'రా కదిలిరా' బహిరంగసభకు కాకినాడ సిటీ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఎం.ఎ. తాజద్దీన్, గదుల సాయిబాబా, దండిప్రోలు నాగబాబు, తుమ్మల రమేష్, గుజ్జు బాబు, అంబటి చిన్నా, ఒమ్మి బాలాజీ, సీకోటి అప్పలకొండ, కొల్లు కుమారి, రిక్కా లక్ష్మి, మెంటారావు, గాది శివ, గుత్తుల రమణ తదితరులు పాల్గొన్నారు.

బెహరా బ్రాహ్మణ కుటుంబాలతో ముత్తా శశిధర్ 'మాటామంతి'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదివారం నగరంలోని బెహరా బ్రాహ్మణ కుటుంబాలను కలిసి మాటామంతి కార్యక్రమాన్ని చేపట్టారు. గతకొన్ని రోజులుగా తమ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నగరంలోని వివిధ వర్గాల కుటుంబాలను కలిసి వారితో వారు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను ప్రభుత్వ సంక్షేమ పథకాల లభ్యతపై కూలంకషంగా మాట్లాడుతూ వారి కుటుంబసభ్యుడిగా జనసేన పార్టీ కోరుకుంటున్న సందర్భంలో నేడు బెహరా బ్రాహ్మణ కుటుంబాల వారిని కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారు తాము బలహీన వరగాల రిజర్వేషన్లో ఉన్నప్పటికీ తగిన ఉద్యోగ అవకాశాలను పొందలేకపోతున్నామన్నారు. కులవృత్తిలో ఉన్నవారు కరోనా మహమ్మారి వచ్చినప్పటినుండీ ప్రజల ఆందోళనల వల్ల తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నామనీ సరైన రాబడిలేక ఆర్థికంగా అప్పులపాలైపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ తరతరాలుగా కులవృత్తులు చేపట్టి జీవనాన్ని సాగిస్తున్న ఈ సామాజికవర్గంవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వీరి పరిస్థితి దయనీయంగా ఉందనీ, వీరందరికోసం కూడా పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ ఆలోచిస్తుందని చెప్పడంతోపాటూ వారికి ధైర్యాన్ని చెప్పడానికి కలుసుకోవడం జరిగిందన్నారు. గత 15 సంవత్సరాలుగా బెహరా బ్రాహ్మణ వర్గం చాలా వెనుకపడిపోయి ఉందనీ, వీరికి ప్రభుత్వ పథకాలు ఏవీ గణనీయంగా అందట్లేదనీ తెలియవచ్చిందనీ, జనసేన పార్టీ అన్ని సామాజిక వర్గాలనీ సమానంగా చూస్తుందనీ, అది పవన్ కళ్యాణ్ ద్వారా రానున్న కాలంలో రాబోతోందనీ, వీరినందరినీ పైకి తీసుకువచ్చే బాధ్యత జనసేన పార్టీ తీసుకుంటుందని భరోసానిచ్చారు.

20న శ్రీరామ నామ హోమం



కాకినాడ, మేజర్ న్యూస్ : అయోధ్యలో ఈనెల 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట నిర్విఘ్నంగా కొనసాగాలంటూ 20వ తేది స్థానిక గొడారిగుంటలో ఉన్న సత్యదేవ మందిర ప్రాంగణంలో లక్ష రామనామ జప మరియు హోమ కార్యక్రమం జరుగుతుందని డాక్టర్ పరశురామ్ తెలిపారు. మాధ్వపురోహితులు యాతగిరి మధ్వేష్ ఆధ్వర్యంలో శనివారం (20) ఉదయం 9గం. నుండి ఈ విశేష కార్యక్రమం ప్రారంభం అవుతుందని, 11.30 గంటలకు పూర్ణాహుతితో పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా ముద్రించిన హోమ పోస్టర్‌ను ఉత్తరాధి మఠాధీశులు శ్రీసత్యాత్మతీర్థ స్వామీజీ భద్రాచలంలో ఆవిష్కరించారు. స్వామీజీ మాట్లాడుతూ, ఇటువంటి జప హోమ కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడమే కాక హిందూ ధర్మ పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశీర్వదించారు. అయోధ్యలో రామ ప్రతిష్టా కార్యక్రమం యావత్ ఆధ్యాత్మిక ప్రపంచానికే దిక్సూచిగా నిలుస్తుందని స్వామీజీ అన్నారు. కార్యక్రమంలో మఠ ప్రతినిధులు పండిత విద్యాధీశాచార్, పండిత సత్యధ్యానాచార్ కట్టి, దివాన్ పండిత శశిఆచార్, పండిత వాసుదేవాచార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బొడ్లంకలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : మారేడుమిల్లి మండలం బొడ్లంక గ్రామంలో గ్రామ యువత, టీఎన్ఎస్ఎఫ్ కమిటీ, సర్పంచ్ అధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ అహ్వానితులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లాల రాజ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. తొలుత రాజ్ కుమార్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి బ్యాటింగ్ ఆడగా, సర్పంచ్ బౌలింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడలతో పాటు ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే రాజకీయపరంగా మంచి అవగాహన కలిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి మద్యపానానికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి స్మగ్లింగ్ కి అలవాటు పడి పోలీసు కేసుల్లో ఇరుక్కుంటున్నారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చారని, ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని, నిరుద్యోగులు ఉద్యోగాల్లోనే కాకుండా రాజకీయంగా, ఆర్థికంగా ముందుకు వెళ్ళడానికి వ్యాపార రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి తాము సహకరిస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ యువత పాల్గొని రాజకీయంగా ఎదగాలని కోరారు. సర్పంచ్ సాదల ప్రేమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమేనని, కానీ క్రీడలు, వ్యాయామాలు, చెయ్యడం వలన మంచి ఆరోగ్యంగా ఉంటారన్నారు. స్కూల్ వార్డెన్ కొమరం బాబురావు మాస్టారు క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించారు. చదువు మధ్యలో మానేసిన విద్యార్థులను స్కూల్లో జాయిన్ చెయ్యాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉన్నత విద్య చదివి ప్రభుత్వ అధికారులుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో 22 క్రికెట్ టీమ్‌లు తలపడుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా నలుమూలలు, దూరప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

- నలుగురు అరెస్ట్ రూ.32,780 స్వాధీనం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురం గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ బి.వై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.32,780లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు

కోడిపందాలపై దాడి

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని, అంకంపాలెం గ్రామం శివారు ఏటిగట్టు మీద కోడిపందాలు ఆడుతున్నారని సమాచారంతో ఎస్ఐ బి.వై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 400 రూపాయలు, ఒక కోడి, నాలుగు కోడి కత్తులు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలు

- ఎస్మ జీవో నెంబర్ 2 పత్రాలు దగ్ధం

- 27వ రోజుకు అంగన్వాడీల సమ్మె

రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో ఆదివారం అంగన్వాడీలు ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న అంగన్వాడీల సమ్మె 27వ రోజుకు చేరింది. అంగన్వాడీల సమ్మెకు టిడిపి,కాంగ్రెస్,జనసేన, మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దరాజు, మొహమ్మద్ అలీ,సిపిఎం మండల నాయకులు టి శ్రీను, పి సత్యనారాయణ, సిఐటియు నాయకులు పి రామరాజు మద్దతు తెలిపారు. స్థానిక ఆర్అండ్బి అతిథి గృహం ఎదురుగా రహదారిపై నిరసన తెలుపుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్మా చట్టం జీవో నెంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు.అంగన్వాడీల సమస్యల పరిష్కరించే వరకు సమ్మె విరమించ బోమని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు,టిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ లో పేర్కొన్నారు.ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగించి జీవో నెంబర్ 2తీసుకురావడం దుర్మార్గపు చర్యని దీనికి తగిన మూల్య ప్రభుత్వం చెల్లించుకోకు తప్పదని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,ఎలాంటి ఒత్తిళ్లకు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని అంగన్వాడి యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి లు అన్నారు. అంగన్వాడీల సమ్మెకు ప్రభుత్వాలు దిగిరాక తప్పదని,మావి గొంతెమ్మ కోరికలు కాదని, న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తుందని వారు ప్రశ్నించారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానని ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీని ఎందుకు విస్మరిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం సీఎం జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని యేసు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పి అప్పారావు,అంగన్వాడి యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి నూక రత్నం కె లక్ష్మీ, చిన్నమ్మలు, రమణి, రమణ, రత్నం,రాజేశ్వరి, మంగ, రాధ,పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

ఈ నెల 9 నుండి 18 వరకు స్కూల్స్‌కు సంక్రాంతి సెలవులు

పెద్దాపురం రూరల్, మేజర్న్యూస్ : ఈ నెల 9వ తేది నుండి 18 వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులు ప్రకటించిందని, పెద్దాపురం ఎంఇఓలు ప్రభాకర శర్మ, చౌదరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ పదిరోజుల పాటు విద్యాశాఖ ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్‌కు సంక్రాంతి సెలవులు ప్రకటించిందని సెలవులలో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్ని పాఠశాలల యాజమాన్యాలకు జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారని వారు తెలిపారు. సెలవులఅనంతరం 19వ తేదిన పాఠశాలలు పున:ప్రారంభమవుతాయని తెలిపారు.

15వ డివిజన్‌లో జనసేన 'నాదెండ్ల మనోహర్‌గారి మాట కాకినాడలో అందరి నోట'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇన్చార్జి మరియు రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు ముతా శశిధర్ ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట అనే కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక జగన్నాధపురం 15 డివిజన్లో ఏటిమొగ ప్రాంతంలో రచ్చా ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చాలా గొప్ప తెలివితేటలతో పథకాలని ప్రకటిస్తారనీ అది చూసి మొదట్లో ఇదివరకు ప్రజలు హర్షిస్తే ఇంకో కొత్త పథకం పేద ప్రజలకు అమలు చేయబోతున్నారని ఆశపడేవారనీ, కొంతకాలం గడిచాకా అసలు విషయం అర్థమైందనీ, ప్రకటిస్తున్న పథకాలు తన సొంత పేపరులో ప్రకటనలకి, చేతివాటానికి తప్ప ప్రజలకు కాదన్నది తెలుసుకున్నారన్నారు. ఉదాహరణకి గత పదిరోజులలో ఆడుదాం ఆంధ్రా అన్నారనీ, ప్రకటనలు పేపరులో గుప్పించారు, వివిధ క్రీడా పరికరాలపై జగన్మోహన్ రెడ్డి ఫొటోతో స్టిక్కర్లు వగైరా అన్నీ పడ్డాయి, రెండురోజులు గడిస్తే ఆడుదాం ఆంధ్రా ఊసు తెలియదనీ, దాని పేరుతో నిధులు హాంఫట్ అన్నారు.ఏపథకాన్ని పోస్టుమార్టం చేసినా అందులో అవినీతి బయటపడుతోందన్నది ప్రజలకు అర్థమవుతోందనీ, ఇలాంటి వ్యక్తినా మన ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నది అని నేడు ప్రజలు చింతించే పరిస్థితికి రావడం ఒక వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి వైఫల్యమన్నారు. తొందరలో ఈ వై.సి.పి. ప్రభుత్వాన్ని ఇంటికి పంపవలసినదిగా ప్రజలను కోరుతూ జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి కూటమికి మద్దతు ఇవ్వవలసినదిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రచ్చా ధనలక్ష్మితోబాటు సతీష్,సుబ్బారావు, అజయ్, ప్రసాద్, పోసలయ్య, రత్నం, బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ వినియోగదారులు ఈ-కెవైసి చేయించుకోవాలి - తలాటం

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్: గ్యాస్ వినియోగదారులు ఈ-కెవైసి ని చేయించుకోవాలని శ్రీ గంగా హెచ్‌పి గ్యాస్ మేనేజింగ్ పార్టనర్ తలాటం గంగాధరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ గ్యాస్ ఈ-కెవైసికి గడువు లేదని ఏజెన్సీల వద్ద జనాలు క్యూ కట్టవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. గ్యాస్ కనెక్షన్‌కు ఈ-కెవైసి చేయాలని ప్రభుత్వం నిబంధనల నేపథ్యంలో గ్యాస్ కంపెనీల వద్ద ఈ-కెవైసి చేయించడం జరుగుతుందని, అలాగే గ్యాస్ కంపెనీ ఆధ్వర్యంలో డెలివరీ బాయ్స్‌కు ఈ-కెవైసి మెషిన్లు అందజేయడం జరిగిందని, డెలివరీ బాయ్స్ ఇళ్ల వద్దనే గ్యాస్ వినియోగదారులకు ఈ-కెవైసి చేస్తారని ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డెలివరీ బాయ్స్‌కు సహకరించాలని ఆయన తెలిపారు. గ్యాస్ కంపెనీ వద్ద పనిచేయు వేళల నందు కూడా ఈ-కెవైసి ఆఫీసుకార్యాలయంవద్ద చేయబడుననిఆయన తెలిపారు.

చిన్నారులచే గోవింద నామ సంకీర్తన

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : స్థానిక శివాలయం వీధిలో గల శ్రీ లలితా సంగీత శిక్షణాలయం ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం చిన్నారులచే గోవింద నామ సంకీర్తన జరిగింది. శిక్షణాలయ సమన్వయకర్త గరిమెళ్ళ రామకృష్ణ, సంగీత అధ్యాపకులు గరిమెళ్ళ వి.లక్ష్మి సత్యవతి, వారి విద్యార్థులు తల్లిదండ్రులు బృందం గోవింద నామ సంకీర్తన ఆలపిస్తూ శిక్షణాలయం నుండి స్థానిక అగస్తేశ్వరాలయం (శివాలయం) చుట్టూ పరిక్రమణ చేసారు. అనంతరం గొబ్బియల్లో సఖియా వినవే, పసుపు నా పుట్టావు గొబ్బెమ్మ నీవు వంటి పాటలతో గొబ్బిళ్ళు పూజా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలు రమ్య, పావని లు కొలని దోపరికి గొబ్బిల్లో అనే పాటతో కోలాటం నృత్యం చేసారు. చివరగా దశావతారాలు కూచిపూడి నృత్య ప్రదర్శన చిన్నారుల గోదాదేవి, శ్రీ కృష్ణుల అలంకరణలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గరిమెళ్ళ రామకృష్ణ, జుత్తిక వీర్రాజు, దోర్భల ప్రకాష్, కందర్ప రఘు, ఐశ్వర్య, వార్డు కౌన్సిలర్ వాడ్రేవు సాయి ప్రసాద్ కుటుంబ సభ్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం మండలంలో 229 కొత్త రేషన్ కార్డులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో 229 కొత్త రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తహశీల్దార్ వజ్రపు జితేంద్ర పేర్కొన్నారు. గత ఏడాది ఆగష్టు నుంచి డిశంబర్ వరకు కొత్తవి, విభజన కార్డులకు ధరఖాస్తులు చేసిన వారిలో అర్హులకు ఈ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, వీరికి జనవరి నెల రేషన్ సరుకులు ఎండియు వాహనాల ద్వారా అందజేస్తారని తహశీల్దార్ జితేంద్ర తెలిపారు. వలంటీర్ల ద్వారా ఇళ్ళ వద్దే ఉచితంగా కార్డులు అందజేయడం జరుగుతుందని, కావున నూతన కార్డుదారులు జనవరి నెల నుంచి రేషన్ తీసుకోవాలని ఆయన సూచించారు.

సమస్యలతో నిండిన నరేంద్రపురం గురుకులం

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండలంలోని నరేంద్రపురం గురుకుల పాఠశాల సమస్యలతో నిండిందని దీనివలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు నాడు విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నక్క సునీల్ రాజు ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతుల, క్రీడా సంబంధిత విషయాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి విద్యార్థులు ఆయనకు సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా సునీల్ రాజు విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మరుగుదొడ్ల తలుపులు, కుళాయిలు సరిగ్గా పనిచేయకపోవడం వలన నీరు వృధా అవుతుందన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉంటున్న గదులలో విద్యుత్ దీపాలు ఫ్యాన్లు తిరగకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు విద్యార్థులు ఆటలాడుకోవడానికి కనీసం క్రీడ మైదానం కూడా సరిగ్గా గురుకుల పాఠశాలకు వచ్చే రహదారి అధ్వానంగా ఉందని వర్షాకాలంలో ఈ రహదారి వెంబడి ప్రయాణించడానికి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఇబ్బందులు పడతారన్నారు. ఈ సమస్యలను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థులకు తెలుగు నాడు విద్యార్థి ఫెడరేషన్ తరఫున క్రీడా సామాగ్రిని అందిస్తామని సునీల్ రాజు హామీ ఇచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు గురుకుల పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట ప్రస్తుత వైకాపా ప్రభుత్వ హయాంలో గురుకుల పాఠశాలల అభివృద్ధిని పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మట్టపర్తి రామకృష్ణ, టిడిపి రాష్ట్ర ఎంబీసీ కన్వీనర్ పేంద్ర రమేష్, టిడిపి జిల్లా కార్యదర్శి నక్క సత్యనారాయణ, నాయకులు యల్లమెల్లి నాగేంద్ర, నిమ్మకాయల శేషు, కట్టా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'స్వర లయసుధ'

అనపర్తి, మేజర్న్యూస్ : స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా 6వ రోజు హైదరాబాద్ కు చెందిన పెరవలి విజయభాస్కర్ మరియు వారి బృందం ఆదివారం రాత్రి నిర్వహించిన స్వరలయసుధవాయిద్యసమ్మేళనం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వాయిద్య సాకారం అందించిన మృదంగం విద్వాన్ పెరవలి విజయ్‌భాస్కర్ సితార కాటూరి నందకుమార్ ఘట్టం సరస్వతుల హనుమంతరావు వయోలిన్ పెరవలి నందకుమార్ తబల పి.మురళిమోర్సింగ్ వీరాస్వామి వాయిద్యాలతో మెప్పించారు.ఈ కార్యక్రమాన్ని వేమూరి వెంకటసుబ్బారావు శ్రీమతి వెంకట రవణమ్మ ఆధ్యాత్మిక ట్రస్ట్ అనపర్తి వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈరోజు ప్రసాదాన్ని కీర్తిశేషులు సత్తి సత్యనారాయణ రెడ్డి శ్రీమతి శేషాయమ్మగార్ల జ్ఞాపకార్థం వారి కుమారుడు జనార్దనరెడ్డి వివేకానంద సీడ్స్ ఆధ్వర్యంలో ఆహుతలకు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి వి ఆర్ సుబ్రహ్మణ్యం కొవ్వూరి రామారెడ్డి రెడ్డి సురేష్ శర్మ మేడపాటి చెల్లారెడ్డి శ్రీ శారద సంగీత కళా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సంక్రాంతి పురస్కరించుకుని హరినామం స్మరించే హరిదాసు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాలలో ఎప్పటి నుంచో ప్రాచీన కాలం నుంచి వస్తున్న సాంప్రదాయంలో భాగంగా హరిదాసు హరినామస్మరణ స్మరిస్తూ హరిదాసులు గ్రామాలలోను, పట్టణాలలోను గడపగడపకు వెళ్ళి హరినామస్మరణ చేస్తున్నారు. శ్రీ మహా విష్ణువుకు ప్రతినిధులుగా హరిదాసును కొలుస్తు, అక్షయపాత్రలో బియ్యం పోస్తే తెలిసీ తెలియక చేసిన ఎన్నో పాపాలు పోయి, పుణ్యాలు వస్తాయని ప్రజలకు ప్రతీతి కావడంతో హరిదాసులు రావడంతో పిల్లలు, పెద్దలు మహిళలు హరిదాసులకు బియ్యం వేసి, ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హరిదాసుకు పేద, ధనిక బేధం లేకుండా ప్రతీ ఇంటికి వెళుతూ ఎవరి ఇంటి వద్ద ఆగకుండా, వెళడం హరిదాసులకు ఉన్న ప్రత్యేకత.

యువత క్రీడలలో రాణించాలి

– భారతమాత సేవ పరిషత్ అధ్యక్షులు గొరకపూడి చిన్నయ్య

సామర్లకోట, మేజర్ న్యూస్ : యువత చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని భారతమాత సేవ పరిషత్ అధ్యక్షులు గొరకపూడి చిన్నయ్య దొర అన్నారు. సామర్లకోట సత్యనారాయణపురంలో ఆదివారం ఎస్.ఎన్. పి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఆర్గనైజర్లు ఏర్పాటు చేసిన ఒక్కరోజు లైట్ వెయిట్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో సత్యనారాయణ పురం ప్రాంతానికి చెందిన నాలుగు టీంలు పాల్గొనగా తేజా సూపర్ కింగ్స్ విన్నర్స్ గా నిలవగా,శివ సిక్సర్స్ జట్టు రన్నర్ గా నిలిచింది. విజేతలకు ముఖ్య అదితులు చేతులు మీదుగా బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు కౌన్సిలర్ సేపేని సురేష్,సరోజ వాసు,వర్రే సతీష్,విస్సు,అలోక్ పాల్గొని క్రీడాకారులకు పలు సూచనలు చేసి,విజేతలను అభినందించారు.

ఒక కొలిక్కిరాని పిఠాపురం జనసేన టిడిపి సీట్లు



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమరం ముంచుకు వస్తుంది పిఠాపురం నియోజకవర్గంలో మన రాజకీయ పార్టీల అభ్యర్థుల సైతం తెలుగుదేశం వైసిపి పార్టీల నుండి ఆశావహులు జనసేన పార్టీ టికెట్ కోసం చేయని ప్రయత్నాలు లేవని చెప్పాలి నియోజకవర్గంలో జనసేన పార్టీ సీటు కోసం ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ప్రజల్లో ఆసక్తిని రేపుతుంది. రాష్ట్రంలో జనసేన టిడిపి పొత్తులు భాగంగా పిఠాపురం తెలుగుదేశం పార్టీ టికెట్ రేసులో మాజీ ఎమ్మెల్యే వర్మ ముందు వరుసలో ఉన్నారు పిఠాపురం జనసేన పార్టీ టికెట్ రేసులో నియోజకవర్గ ఇన్చార్జ్ తంగిళ్ళ ఉదయ శ్రీనివాసు స్థానిక నేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆసక్తికరపరుస్తున్నారు పిఠాపురం సీటు జనసేన పార్టీ కేటాయిస్తే తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తున్న ఎస్వీఎస్‌ను వర్మ పరిస్థితి ఏమిటన్న సందేహం ప్రజలను వెంటాడుతుంది. అలాగే పొత్తుల్లో భాగంగా అధిష్టానం పిఠాపురం సీటు టిడిపికి కేటాయిస్తే ఇక్కడ జనసేన సీటు ఆశిస్తున్న తంగళ్ళ ఉదయ శ్రీనివాసు డాక్టర్ పిల్లా శ్రీధర్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారా అన్నది లక్ష డాలర్ల ప్రశ్నగా మిగిలి పోయింది.

జనసేన పార్టీలో ఇరువురు నేతలు జనసేన పార్టీ ప్రజల్లో పట్టున్నవారే టిడిపికి కేటాయిస్తే ఈ నేతలు సహకరిస్తారా లేక అలిగి పొరుగు పార్టీలకు సపోర్టు చేస్తారా అన్న సందే హంరాజకీయ వర్గాలలో హలో కలవరపాటుకు గురిచేస్తుంది దీనిపై ఇటీవల పిఠాపురం రాజకీయాలలో ఆసక్తికరమైన మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. పిఠాపురంలో ఏ పార్టీ సీ టు అయినా కాపు సామాజిక వర్గానికి కేటాయించాలని ఇక్కడ కాపులు డిమాండు గట్టిగా వినిపిస్తుంది. ఏది ఏమైనా కాపులను కాదని జనసేన సీటు వేరే సామాజిక వర్గానికి కేటాయిస్తే నియోజకవర్గంలో కాపు ఓటర్లు సంఖ్య సుమారు 90 వేల నుండి లక్ష మంది కాపులతో బలంగా ఉన్న నియోజకవర్గం పిఠాపురం ఇక్కడ సీటు ప్రస్తుత పరిస్థితుల్లో టిడిపికి కేటాయిస్తే కాపు నేతలు సహకరిస్తారా అన్న సందేహం రాజకీయ వర్గాలలో గుబులు పుట్టిస్తుంది టిడిపి సీటు ఆశిస్తున్న వర్మకు 2014లో తెలుగుదేశం పార్టీ టికెట్ దక్కకపోవడంతో కాపుల అండదండలతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి టిడిపి కాంగ్రెస్ పార్టీలను సిత్తు చేసి సుమారు 40000 ఓట్లు ఆధిక్య తో విజయం సాధించిన వర్మ తరువాత టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

మళ్లీ 2019 పిఠాపురం అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే పెండెం దొరబాబు చేతిలో సుమారు 15000 నుండి 18,000 ఓట్లు తేడాతో పరాజయం పాలైన మాజీ ఎమ్మెల్యే వర్మ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని పిఠాపురం టిడిపిలో కలవరం మొదలైంది. ఇప్పుడు మళ్లీ పిఠాపురాన్ని వర్మకు ప్రతికూలతలు ఎదురు అవ్వే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయప డుతున్నారు. పిఠాపురం నియోజకవర్గం అంటే రాజకీయాలకు పెట్టింది పేరు అలాంటి నియోజకవర్గంలో వైసీపీ జనసేన పార్టీల నుండి ఎన్నికల రణరంగంలో వారా ఓ రిగా తలపట్టి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అని రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు. ఎటు వచ్చిన పిఠాపురం సీటు జనసేనకు కేటాయిస్తే వైసీపీతో పోటీలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లేక తంగేళ్ల ఉదయ శ్రీనివాస డాక్టర్ పిల్లా శ్రీధర్ రంగంలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయని సీనియర్ తెలుగుదేశం జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పేర్కొంటున్నారు ముందు ముందు ఎటు మారుతుందో వేచి చూద్దాం.

జెఎన్టీయుకెలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాకినాడ, మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఆదివారం ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ (ఎకోశాక్) పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. సెనేట్ హాలు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు హాజరు కాగా అలూమ్ని రిలేషన్స్ సెల్ స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్‌రావు వేదికనలంకరించారు. యుసిఇకెప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణ ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా సహకరించి మరింత అభివృద్ధి బాటలో పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. జెఎన్‌టియుకెలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులకు నిర్వహించిన ఆటలు, క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. అనంతరం ఎకోశాక్-2024 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఎకోశాక్ విశాఖపట్నం ఛాప్టర్, హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు, యుఎస్ఏ నుండి పూర్వ విద్యార్థులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదు

– అనపర్తి ఎస్సై రామారావు

అనపర్తి, మేజర్ న్యూస్ : అనపర్తి ఎస్సైగా బదిలీపై వచ్చిన కే రామారావు ఆదివారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉండ్రాజవరంలో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన రామారావు బదిలీపై అనపర్తి ఎస్ఐగా వచ్చారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన జగన్మోహన్ రావు వ్యవహార శైలి సరిగా లేనందు కారణంగా అతన్ని అనపర్తి నుంచి పంపించినట్లుగా గుసగుసలు వినబడుతున్నాయి. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రామారావు మాట్లాడుతు రానున్న సంక్రాంతి వేడుకల్లో అసంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రోత్సహించిన శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన ఎంతటి వారిపైనైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పై అధికారుల ఆదేశాల కు అనుగుణంగా వ్యవహరిస్తూ నిరంతరం పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ అని ఎస్సై రామారావు అన్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని ఎటువంటి లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని ఎస్సై రామారావు యువతకు సూచించారు.

రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– ఆత్మీయ సదస్సులో సమరశంఖం పూరించిన తోట నరసింహం

జగ్గంపేట,మేజర్న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండల వై.యస్.ఆర్. పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సదస్సు కార్యక్రమంలో వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంఛార్జి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మరియు కాకినాడ మాజీ పార్లమెంటు సభ్యులు తోట నరసింహం, యువనాయకులు తోట రాంజీ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గండేపల్లి మండల వై.యస్.ఆర్. పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సదస్సులో తోట నరసింహం సమరశంఖం పూరించారు. ఆత్మీయ సదస్సుకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ ఎన్నికల ముందు వైయస్ జగన్మోహన్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తరువాత దఫదఫాలుగా పెన్షన్ 3,000 రూపాయలకు పెంచుతానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి అయిన తరువాత పెన్షన్ ను దఫదఫాలుగా పెంచుతూ 3000 రూపాయలు చేశారని, గతంలో ఏ ప్రభుత్వము ఈ విధంగా పెన్షన్ 3000 రూపాయలు ఇవ్వలేదని, గతంలో అయితే 65 ఏళ్లు నిండితే గాని పెన్షన్ వచ్చేది కాదని కానీ ఇప్పుడు 60 ఏళ్లకే పెన్షన్ వస్తుందని, అలాగే గతంలో పెన్షన్ కోసం పంచాయతీ కార్యాలయాలకు వెళ్ళి ఎక్కువసేపు వేచి ఉండాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వాలంటీర్ల సహకారంతో ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామని తెలియజేశారు. అనంతరం పాత మరియు కొత్త పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను అందించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదవారికి ఇళ్ల స్థలాలు ఇస్తానని ఎన్నికల ముందు చెప్పారని, జగన్ చెప్పిన మాటను విని తెలుగుదేశం పార్టీ హేళన చేసిందని, కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టుగానే తాను ముఖ్యమంత్రి అయిన తరువాత పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వమూ విద్యార్థులకు ఈ విధంగా ట్యాబులు పంపిణీ చేయలేదని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులు కింది స్థాయి నుంచే సాంకేతికతపై పట్టు సాధించేలా ముందుచూపుతో ట్యాబ్‌లను అందిస్తూ విద్యార్థుల దీర్ఘకాల ప్రయోజనాలకు పెద్దపీట వేశారని, ఈ ట్యాబ్‌ల ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులు చేసానని జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు నన్ను ఎంతగానో అదరించారని అన్నారు. తిరిగి జగ్గంపేట నుంచి పోటీ చేయటం చాలా సంతోషంగా ఉంది అని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. గండేపల్లి మండలం లో లిఫ్ట్ లు కావాలని, గుర్రంపాలెం, యర్రమపాలెం 29000 వేల ఎకరాలు నీళ్లు అందించామని, 2024 లో గెలిచి గండేపల్లి లిఫ్ట్ తీసుకురాడానికి కృషి చేస్తానని చెప్పారు.

జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఆజన్మాంతం గుర్తుంచుకోవాలి

– అన్నదానం చాలా గొప్పది
– మీకోసం మేమున్నాం చైర్మన్ నీలి ప్రకాష్...

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : జన్మ నిచ్చిన తల్లిదండ్రులను ఆజన్మఅంతం గుర్తుంచుకొని వారి జ్ఞాపకార్థం నిరుపేదలకు వారి పేరుపై అన్నదానం చేయ డం చాలా మంచి పరిణామమని మీకోసం మేమున్నాం చైర్మన్ నీలి ప్రకాష్ స్పష్టంచేశారు. ప్రతీ ఆదివారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా వానపల్లి మోహన్ రావు,వారి తల్లిదండ్రుల(వానపల్లి అప్పల స్వామి,"భార్య"చిట్టెమ్మ) పేరు మీద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదోఒకరోజు అందరంఈభూమిని వదలి వెళ్ళేవాళ్ళమని ఉన్నంత వరకు అన్నదానం, వస్త్రధానం, చేయడంలోఎంతో "పుణ్యం" పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎవరు ఎక్కడ ఉన్నా ఉన్న ఊరిని,(పుట్టి పెరిగిన)కన్న తల్లిదండ్రులను ఎప్పటికీ మరవొద్దని ఆయన కోరారు. ప్రతీ ఆదివారం క్రమం తప్పకుండా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలోమీకోసం మేమున్నాం సంస్థ చైర్మన్ నీలి ప్రకాష్, వానపల్లి అనిల్ కుమార్,వానపల్లి లక్ష్మి, వానపల్లి ధాత్రి, సంస్థస బ్యులు జవ్వాది సతీష్ కుమార్,దొడ్డి సూర్య చంద్రరావు, (సూరిబాబు)తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తాం

– జనసేన సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్

పెరవలి, మేజర్ న్యూస్ : తమ న్యాయబద్ధమైన డిమాండ్లు తీర్చమని గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణం అని జనసేన నిడదవోలు సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ అన్నారు. జనవరి 7వ తేదీ ఆదివారం పెరవలి తాసిల్దార్ కార్యాలయం వద్ద 27 వ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీల సమ్మె శిబిరానికి వచ్చి వారికి సంఘీభావం తెలియజేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ అంగన్వాడీల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారని జనసేన తెదేపా ప్రభుత్వం మరొక మూడు నెలల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోర్కెలు ఏమీ కోరడం లేదని పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చమంటున్నారని మాట తప్పిన మడమ తిప్పిన జగన్ ఇప్పటికైనా తప్పుసరిదిద్దుకుని అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు ఆమోదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల జనసేన నాయకులు పిప్పర రవి కోటిపల్లి మురళీకృష్ణతో పాటు ఉండ్రాజవరం నిడదవోలు పెరవలి మండలాలకు చెందిన జనసైనికులు పాల్గొన్నారు.

ఎస్మాకు భయపడేది లేదు.. డిమాండ్లు పరిష్కరించండి..

పెరవలి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన చట్టబద్ధమైన డిమాండ్లను పరిష్కరించవలసింది పోయి పోరాడుతున్న అంగన్వాడీలపై జీవో నెంబర్ 2 ఎస్మా ప్రయోగించిన తీరు చూస్తుంటే ఉద్యమానికి ప్రభుత్వం ఎంతగా భయపడుతుందో అర్థమవుతుందని పెరవలి మండల అంగన్వాడి కార్యకర్తలు వర్కర్లు అన్నారు. గతంలో ఉద్యోగుల కార్మికుల పోరాటాలపై ఎస్మా ప్రయోగించిన ముఖ్యమంత్రులు అందరూ అధికారాన్ని కోల్పోయారని జగన్ కూడా ఆ జాబితాలో చేరేందుకు సిద్ధపడాలని వారు హెచ్చరించారు. ఏ ఒక్క అంగన్వాడీ కూడా ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని అంగన్వాడీ ఉద్యమానికి కావలసిన న్యాయ సహకారం అందిస్తామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రకటించటం పట్ల అంగన్వాడీలు హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఆరు నెలలు సమ్మే లు నిషేధిస్తూ జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల పట్ల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ పెరవలి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద జనవరి ఏడో తేదీ ఆదివారం 27వ రోజు సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించి మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు. జగన్ ప్రభుత్వానికి అధికారం రెండు నెలలే ఉండగా 6 నెలల ఆదేశాలను ఎలా ఇచ్చారని ఎద్దేవా చేశారు రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీ డిమాండ్లు పరిష్కరించడం మినహా మరొక మార్గం లేదని స్పష్టం చేశారు. అంగన్వాడీలకు నిత్యవసర ధరలు కనుగుణంగా కనీస వేతనం 26,000 చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు గ్రాచ్యూటీ అంగన్వాడీలకు అమలు చేయాలని లబ్ధిదారులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ తక్షణ జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ

– వృద్ధులకు,వితంతువులకు చీరలు ఉచితంగా
– టి.ఇ.సి.మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ.పాస్టర్ కె.కృపారావు

వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ : ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సంస్థ ప్రెసిడెంట్ రెవ,,పాస్టర్ కె,కృపారావు చేతుల మీదిగా పేదలకు వస్త్రాలు ఉచితంగాపంపిణీ చేశారు. ఆదివారం చర్చిలో 60 కుటుంబాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తమ సొంత ఖర్చుతో చీరలు కొని పేదవారికి, వృద్ధులకు, వితంతువుల ఉచితంగా పంపిణీ చేశామని .ఈ సందర్భంగా వివరించారు. ప్రభుత్వం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తోందని అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా పేదలకు,వృద్ధులకు తమకు తోచిన విధముగా సహాయక చర్యలు చేపట్టలని, మానవతాదుక్పధంతో తోటివారికి సహాయం చేయాలని ఆయన సూచించారు. అలాగే కొన్ని చోట్ల స్వచ్ఛంద సంస్థలు వారికి తోచిన విధముగా సహాయక చర్యలు చేస్తున్నారంటూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రూత్ ఇవాంజిలికల్ చర్చి మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ,,కె కృపారావు,కో- పాస్టర్స్, పాస్టర్ కె శ్రీధర్ బాబు,పాస్టర్ కె సురేష్ పాల్, పాస్టర్ బి ప్రవీణ్ జోషప్, పాస్టర్ పి గాబ్రియేలు, సంఘ పెద్దలు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులు పట్టణంలో భారీ ప్రదర్శన

సామర్లకోట, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా ఐదవ రోజు ఆదివారం సామర్లకోటలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని జీతం పెంచాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి స్టేషన్ సెంటర్ వరకు పట్టణ ప్రజల మద్దతు కోరుతూ భారీ ఊరేగింపును నిర్వహించారు. ఈ ప్రదర్శనలో అగ్రభాగాన ప్రజానాట్యమండలి కళాకారులు మడగల రమణ, పెదిరెడ్ల అర్జున్ రావు, సప్త సూరిబాబు తదితరులు విప్లవ గేయాలతో పట్టణ ప్రజలను కార్మికులను ఆకర్షించారు స్టేషన్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దిరెడ్డి సత్యనారాయణ సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎలిసెట్టి రామదాసు తదితరులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సమస్యలను ఈ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్ వర్కర్స్ నాయకులు బచ్చా శీను కసింకోట ఆనందరావు కసింకోట కిషోర్ ఎస్ శ్రీనివాస్ చింతల రమణ బంగారు రత్నం బంగారు తులసి పెనుబాక సారమ్మ బంగారు కొండమ్మ వేల్పుల సింహాచలం గూడుపు దాలమ్మ చిన్న దుర్గ భవాని , కౌలు వరమ్మ, సింగంపల్లి పద్మ, బంగారు కొండమ్మ, చెన్నా నాగ మనీ ,బంగారు లావణ్య, సత్తిబాబు, ఆజారి లావరాజు, వెంకటేశు, ఎన్వి నాగేంద్ర, మిర్యాల రాజు తదితరులు పాల్గొని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న 'సిఎం జగన్' - దవులూరి

పెద్దాపురం, మేజర్ న్యూస్ : దేశంలోనే అత్యధిక పెన్షన్ మరియు ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, దీనికి ముఖ్య కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగ ్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయమని, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పేర్కొన్నారు. ఆదివారం పెద్దాపురంలో స్థానిక గౌరీకోనేరు-1, గౌరికోనేరు-2 సచివాలయాల పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దొరబాబు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అవ్వతాతలకు పెన్షన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నీలంశెట్టి అమ్మాజీ శ్రీనివాస్, కట్టా రాజాబాబు, త్సలికి సత్యభాస్కరరావు, గోకేడ అప్పారావు, సచివాలయాల కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, పలువురు వైసిపి నాయకులు, పలువురు కౌన్సిలర్లు, సచివాలయ అడ్మిన్ భావన దీప్తి, బాలాజి, వీరబాబు, సతీషన, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తాం

– ఈ ఆర్వో

పెద్దాపురం,మేజర్న్యూస్ : పెద్దాపురం నియోజకవర్గంలోని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి (39) ఆదివారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఈ ఆర్వో మరియు ఆర్డీఓ జె.సీతారామారావు, డిఎస్‌పి కె.లతా కుమారిల ఆధ్వర్యంలో సెక్టార్ ఆఫీసర్లకు ఏఈఆర్వోలతో సమస్యాత్మక, అతి సమస్యత్మాక పోలింగ్ స్టేషన్లు గుర్తింపు, పోలింగ్ స్టేషన్ల వద్ద మౌళిక సదుపాయాల ఏర్పాట్లుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో సీతారామారావు మాట్లాడుతూ నియోజకవర్గ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి వులనరబులిటి మ్యాపింగ్ వంటి వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వోలు ఎం.ఎల్.కుమారి, సిఐ సురేష్, ఎస్సై వెలుగుల సురేష్, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, పలువురు సెక్టరు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మినగర్, మెహర్‌నగర్‌లలో 'మీకోసం జనసేన'

కాకినాడ, మేజర్న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నాయకులు మహలక్ష్మినగర్ ప్రాంతంలో భద్రి ఆధ్వర్యంలోను, మెహర్ నగర్ శారదాదేవి గుడి ప్రాంతంలో భీష్మరాజు ఆధ్వర్యంలోను ఆదివారం 'మీకోసం జనసేన